క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడి వెలిగిస్తున్న అయ్యప్ప స్వాములు, పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి

చేవెళ్ల: చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ గొనే ప్రతాప్‌రెడ్డి, సరితరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఏర్పాటు చేశారు. ఈ పూజలను ఉమాశంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న మాలధరించిన స్వాములు పడిపూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తి గీతాలను జంగిరెడ్డి కళాబృందం ఆలపించారు. మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు, ప్రజలు, తదితరులు హాజరయ్యారు.

పార్టీ కోసం పనిచేయండి

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్



మహేశ్‌గౌడ్‌ను అభినందిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్లకు చెందిన టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో ఆయనను కలిసి టీపీసీసీగా బాధ్యతలు చేపట్టి వంద రోజులు అవుతున్న సందర్భంగా మహేశ్‌గౌడ్‌ను సన్మానించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని మహేశ్‌గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాండు, పలుగుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీంభరత్



చెక్కు అందజేస్తున్న పామెన భీంభరత్

షాబాద్: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన నారమోని రాంచంద్రయ్యకు మంజూరైన రూ.65వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ బాధ్యత అని అన్నారు. తెల్ల రేషన్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న ప్రతిఒక్కరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుదన్నారు. ఈ కార్యక్రమంలో బర్ల యాదయ్య, సుభాష్, వెంకటయ్య, పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఆరోగ్యం ప్రధానం



పరీక్షలు చేయించుకుంటున్న రంగస్వామి

షాద్‌నగర్ రూరల్: విధి నిర్వహణలో ఆరోగ్యం ముఖ్యమని ఏసీపీ రంగస్వామి అన్నారు. శుక్రవారం సీపీ అవినాష్‌బాబు, జాయింట్ సీపీ డేవిడ్‌జోయల్, డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీసులకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఉచితంగా ఈసీజీ, ఎక్స్‌రే, కంటి పరీక్షలు, ఛాతి పరీక్షలు, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఏసీపీ రంగస్వామి మాట్లాడుతూ పోలీసులు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతిఒక్కరు మంచి ఆహారాన్ని తీసుకోవడంతో పాటు వ్యాయామం, మార్నింగ్ వాకింగ్ చేయాలని సూచించారు. పట్టణ సీఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు



గెలుపొందిన విద్యార్థినులతో గురుకుల అధికారులు, ప్రిన్సిపాల్ విద్యుల్లత

- గురుకుల విద్యాలయాల సంస్థ మల్టీ జోనల్ ఆఫీసర్ రజని
- నేడు విజేతలకు బహుమతుల ప్రదానం

షాద్‌నగర్ రూరల్: విద్యార్థినులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మల్టీ జోనల్ ఆఫీసర్ రజని పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గురుకుల పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ విద్యుల్లత ఆధ్వర్యంలో అండర్ 14, 17, 19 విభాగాల్లో 10వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన పోటీలను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మల్టీ జోనల్ ఆఫీసర్ రజని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆటల వల్ల క్రీడాకారుల్లో స్నేహ భావం పెరుగుతుందన్నారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమి విజయానికి నాందికావాలన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులు వచ్చే నెలలో నిర్వహించనున్న ఇంటర్ సొసైటీ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. గెలుపొందిన విజేతలకు శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర కార్యదర్శి అలుగువర్షిణి బహుమతుల ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థినులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ ఆఫీసర్లు నిర్మల, ఫ్లారెన్స్‌రాణి, క్రీడల నిర్వహణ ఫిజికల్ డైరెక్టర్ ఉదయభాస్కర్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నీకి ఫరూఖ్‌నగర్ జట్టు



ఎంపికైన ఫరూఖ్‌నగర్ జట్టు

షాద్‌నగర్: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఫరూఖ్‌నగర్ మండల బాలికల జట్టు విజయం సాధించి రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నీకి ఎంపికైంది. ఈ టోర్నీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పీడీలు బాలయ్య, లక్ష్మణ్, రేణుక, రాధికలను పలువురు అభినందించారు.

దర్గా అభివృద్ధికి కృషి చేస్తాం

పామెన భీంభరత్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భీంభరత్, పీసరి సురేందర్‌రెడ్డి

షాబాద్: షాబాద్ పహిల్వాన్‌షావలి దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ పహిల్వాన్ షావలి దర్గాలో మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దర్గా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. దర్గాలో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ముస్లింలు సోదర భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రాంరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింహులు, మాజీ ఎంపీటీసీ గుండాల అశోక్, పార్టీ సీనియర్ నాయకులు చల్లా మాధవరెడ్డి, దండు రాహుల్‌గుప్తా, గడ్డం చంద్రయ్య, నర్సింములు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు మున్సిపాలిటీగా గుర్తించాలి

గౌరీసతీశ్, భీమ్‌భరత్‌లకు వినతి



గౌరీసతీశ్, భీమ్‌భరత్‌లకు వినతిపత్రం అందజేస్తున్న చిలుకూరు గ్రామస్థులు

మొయినాబాద్ రూరల్: నూతన మున్సిపాలిటీని చిలుకూరు మున్సిపాలిటీగా గుర్తించాలని శుక్రవారం అజీజ్‌నగర్‌లోని భీమ్‌భరత్ కార్యాలయంలో చిలుకూరు గ్రామస్తులు గౌరీసతీష్, భీమ్‌భరత్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీరభద్రస్వామి, రాజు, సత్యనారాయణ, కె.రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, టోల్‌కట్ట మాజీ సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలి

తెలంగాణ రాష్ట్ర తిరుపతిగా పేరొందిన చిలుకూరు బాలాజీ పేరును కొత్త మున్సిపాలిటీకి పెట్టాలని చిలుకూరు మాజీ ఉపసర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, ఆంద్రూలు, నాయకులు జె.సత్యనారాయణముదిరాజ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న మున్సిపాలిటీలను అభినందిస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పేరు కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీనివాస్‌ముదిరాజ్, జె.సత్యనారాయణ, మక్బుల్, దశరథ్, రాజేందర్‌గౌడ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల హక్కుల పరిరక్షణకు కృషి

లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు రాజు నాయక్



జెండా ఆవిష్కరిస్తున్న రాజు నాయక్

కేశంపేట: లంబాడీ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు రాజు నాయక్ పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో ఈ నెల 29న నిర్వహించనున్న లంబాడీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని అ సంఘం మండల అధ్యక్షుడు జర్పుల రాజునాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ జెండా ఆవిష్కరించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. లంబాడీ భాష గోరుబొలి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోరుబొలి భాషను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కరంతోడ్ రాంచందర్, శంకర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా కరంతోడ్ నారాయణ, అంజి, కోశాధికారిగా దేవుజాలను ఎంపిక చేసి, నియామక ప్రతాలను రాజు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశ్యా నాయక్, జయరాంనాయక్, రవి, లక్ష్యా నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల పాత్ర కీలకం

మొయినాబాద్ రూరల్: మేనేజ్‌మెంట్ విద్యలో విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు అధ్యాపకుల పాత్ర ఎంతో అవసరమని సీనియర్ డైరెక్టర్ హెడ్ టాలెంట్ హ్యూమన్ వెల్త్, హైదరాబాద్ కిటికల్ రివర్ అండ్ కార్పొరేషన్ అధికారి సాలమన్ దేవ్‌వరం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ చౌరస్తాలోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అద్వాయ 2K24 జాతీయ స్థాయి ఫెస్ట్ రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. మొదటి రోజు శుక్రవారం ప్రారంభం కాగా జాతీయ స్థాయిలో 35 కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ కిటికల్ రివర్ అండ్ కార్పొరేషన్ అధి కారి సాలమన్ దేవ్ వరం పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు జాతీయ ఫెస్ట్‌లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ సాయిబాబారెడ్డి, డీన్ డాక్టర్ పద్మజ, శ్రీలత, ఏవో వెంకటాచలం, హెచ్‌వోడీ కన్వీనర్ డాక్టర్ పి.చక్రధర్, కోకన్వీనర్‌లు జీవన్‌కుమార్, సునీత, బి.నవీన్, ఎస్ఎస్ఏస్ కోఆర్డినేటర్ సృజన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై కేసు

బీఆర్ఎస్ నేతలు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మొయినాబాద్: రాజకీయ కక్షసాధింపుతోనే మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వం కేసు పెట్టిందని బీఆర్ఎస్ నేతలు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేటీఆర్‌పై కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయంగా కేటీఆర్‌ను ఎదుర్కోలేకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. ఈ ఫార్ములా రేస్ ఏర్పాటు చేయడం వల్ల హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు దారెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంఏ రవుఫ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, పరమేష్, ప్రవీణ్, చిన్న, డేవిడ్, అరవింద్, భాస్కర్, ఆసిఫ్, షరీఫ్, కిరణ్, రాజు, ఆమెద్, అలీంబాయి, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి చట్టంతో రైతులకు మేలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానే తీసుకొస్తున్న తెలంగాణ భూభారతి చట్టంతో రైతులకు మేలు కలగనుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. తప్పుల తడకగా మారి, రైతుల ఉసురు తీసిన ధరణి వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రక్షాళన చేసిందన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేద రైతులకు ధరణి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి విముక్తి కల్పించనున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలోని నాయకులు రెవెన్యూ వ్యవస్థను తమ చేతుల్లో పెట్టుకునేందుకే గాను ధరణి వ్యవస్థను తీసుకొచ్చారని విమర్శించారు. ధరణిలోని లొసుగులను ఆసరాగా చేసుకొని గత పాలకులు అమాయకులైన పేదల భూములను లాక్కొని అందిన కాడికి దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి ప్రయోజనం చేకూర్చే విధంగానే కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఆర్‌ఓఆర్ రికార్డుల్లో తప్పులు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా మేధావులు, ప్రజాసంఘాల సూచనలు, సలహాలతో కొత్తగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. త్వరలోనే ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఇంధన పొదుపు సమష్టి బాధ్యత



ఇంధన పొదుపు పుస్తకాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

యాచారం: ఇంధన పొదుపు అందరి బాధ్యతని ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ సురేష్‌రెడ్డి అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగిస్తున్న ఇంధనంలో సింహభాగం బొగ్గు, ముడి చమురులేనని, పొదుపుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సంబంధిత పుస్తకాలు అందజేశారు.

మున్సిపాలిటీ వద్దు.. పంచాయతే ముద్దు

బీఆర్ఎస్ నాయకుల నిరసన

మొయినాబాద్: మున్సిపాలిటీ ఏర్పాటు వద్దంటూ శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి నిరసన చేపట్టారు. మున్సిపాలిటీ వద్దు.. గ్రామ పంచాయతే ముద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. మున్సిపాలిటీ కావాలని ఏ గ్రామ ప్రజలు అడిగారని ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్న గ్రామాలను ఎలా మున్సిపాలిటీ చేస్తారని మండిపడ్డారు. మున్సిపాలిటీ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు దారెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంఏ రవుఫ్, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, అంజయ్యగౌడ్, నర్సింహ్మాగౌడ్, పరమేశ్, ప్రవీణ్, అరవింద్, డేవిడ్, సునీల్, షరీఫ్, అలీంబాయ్, తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలి



చేవెళ్లలో అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున నాయకులు



షాద్‌నగర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనర్యాలీ, ధర్నా

చేవెళ్ల: భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవీకి రాజీనామా చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో శుక్రవారం అఖిలపక్షం నాయకులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రపంచ దేశాలు గౌరవిస్తున్న అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడటం బాధాకరమన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జై భీం అంటూ నినాదించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు వసంతం, బి. రాములు, టి. శ్రీను, పి. రాములు, ఎం శ్రీను, పి. ప్రభాకర్, రామస్వామి, దేవేందర్, మల్లేశ్, బి. ప్రభాకర్, మహేశ్, ప్రవీణ్, అరుణ్‌కుమార్, సత్యనారాయణ, జనార్దన్, వెంకటేశ్, నరేందర్, శ్రీనివాస్, విజయ్, సురేశ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: మాట్లాడుతున్న చొక్కంపేట అంజనేయులు

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, భారత విద్యార్థి ఫెడరేషన్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, రైతు సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, భుజంగరెడ్డి, కావలి రాజు, మైలారం జంగయ్య, ముఖిత్, కృష్ణయ్య, కుర్మయ్య, మహ్మద్, బాబు, బాలు, నాని, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు, సమతా సైనిక్ దళ్ మండల అధ్యక్షుడు దేశమళ్ల కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగరి రాజు, శివశంకర్, బాల్‌రాజ్, నర్సింహులు, సుధాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.